నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | మే 6, 2024 | www.navatelangana.com

భార్య కాపురానికి రాకపోవడంతో భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-పిట్లం

భార్య కాపురానికి రాకపోవడంతో మనస్థాపం చెంది భర్త ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కంబాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని కంబాపూర్ గ్రామానికి చెందిన చాకలి అంబదాస్ (30) తాగుడుకు బానిస అయి సంసారం పట్టించుకోక పోవడంతో అంబదాస్ భార్య రజిత మూడు నెలల క్రితం తన పుట్టింటికి వెళ్లింది. తిరిగి రాకపోవడంతో అంబదాస్ మనస్థాపం చెంది ఆదివారం ఉదయం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి ఒక సంవత్సరం వయసు గల కుమారుడు ఉన్నట్లు పేర్కొన్నారు.


ఉరి వేసుకున్న అంబదాస్

మత్తు పదార్థాలు రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్

నవతెలంగాణ-భిక్కనూర్

నిషేధిత మత్తు పదార్థాలను రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో కారు కొంతమంది వ్యక్తులు ఆల్ఫ్రజలం అనే నిషేధిత మత్తు పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్న సమాచారం మేరకు గ్రామ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన కారుని పట్టుకొని అందులో ఉన్న ముగ్గురి వారి సమాచారం ద్వారా ఇంకొకరిని బీటీఎస్ వద్ద పట్టుకొని వారి నుండి 248 గ్రాముల ఆల్ఫ్రజలం, 4 సెల్ ఫోన్ లు, 37020/- నగదు, ఒక కార్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిని కోర్టులోమెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరచి వారి ఆదేశాల ప్రకారం నలుగురిని 14 రోజుల రిమాండ్ కై నిజాంబాద్ జైల్ కి పంపడం జరిగింది, మరొక ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వామ్మో ఎండలు..

- 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు..
- ఎండవేడికి రోడ్డుమీద ఆమ్లేట్ రెడీ

నవతెలంగాణ-ఆర్మూర్

భానుడి విశ్వరూపం రోజురోజుకు పెరిగి పోతుంది. జిల్లా వ్యాప్తంగా తాజాగా ఆదివారం 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోద అయింది. ప్రతిరోజు ఉష్ణోగ్రత పెరుగుతుండటంతో భానుడి ప్రతాపానికి బయటకు వచ్చేందుకు ప్రజలు జంకుతున్నారు. ముఖ్యమైన పని ఉన్నవారు మాత్రమే బయటకు వెళ్తున్నారు. ఉష్ణోగ్రత 46.4 డిగ్రీలు చేరడంతో జిల్లాను రెడ్‌జోన్‌లో చేర్చారు.

కాగా మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి సరస్వతి నగర్ కు చెందిన చిన్నారి ఎస్ శరణ్య అనే విద్యార్థిని వినూత్నంగా ఎండలో పెంక పెట్టి మంచి నూనె ఉప్పు కారం కలిపి ఎండ వేడితో ఆమ్లేట్ వేసి ఎండతీవ్రతను తెలియజెప్పే ప్రయత్నం చేశారు. ఎండ తీవ్రతకు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని సూచిస్తూ ఎండలో ఆమ్లెట్ వేసినట్టు తెలిపింది. వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బయటకు రాకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.


ఎండవేడితో ఆమ్లేట్ వేస్తున్న యువతి

ఓటింగ్ శాతం పెంచాలి

- జైహిరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి

నవతెలంగాణ-కామారెడ్డి/లింగంపేట్

ఓటింగ్ శాతం పెంపునకు అధికారులు కృషి చేయాలని జైహిరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ఆదర్శనగర్, దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు లింగంపేట్ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌తో కలిసి సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్ల వివరాలను బూతు లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో సజావుగా జరిగే విధంగా ఎన్నికల అధికారులు చూడాలని తెలిపారు. జిల్లాలో 6,80,921 మంది ఓటర్లు ఉన్నారని వారి కోసం 913 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఆర్డీవో రఘునాథరావు, నోడల్ అధికారి రఘునాథ్, బూతు లెవల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం లింగంపేట్ స్థానిక పోలీస్ స్టేషన్ ముందు చారిత్రక కట్టడమైన నాగన్న గారి బాయిని సందర్శించారు. చారిత్రక కట్టడం మెట్లబావి చరిత్ర గురించి జిల్లా కలెక్టర్, ఎన్నికల అబ్జర్వర్‌కు వివరించారు. మెట్లబాయికి చరిత్ర ఉందన్నారు. పురాతన చారిత్రాత్మక మెట్లబాయికి పూర్వ వైభవం తీసుకురావడానికి స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి పనులు చేపడుతుందన్నారు. ఆయన వెంట ఎమ్మార్వో నరేందర్, డిప్యూటీ తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.


రికార్డును పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు

బిజెపి, బీఆర్ఎస్‌వి
మోసపూరిత మాటలు

- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బీఆర్ఎస్, బిజెపి పార్టీలు చెప్పే మోసపూరిత మాటలను నమ్మి జనం మోసపోవద్దని బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బోధన్ మండలం బిల్లాల్, అమ్దాపూర్ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే నిరుపేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేరుతాయన్నారు. గ్రామంలోని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు బీజేపిలో చేరడం విడ్డూరంగా ఉందన్నారు. మీ గ్రామంలో ఎక్కువ మంది రైతులు ఉన్నారు కాబట్టి మీకోసం మొరం రోడ్లు వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గంగ పుత్రులకోసం చేపలు అమ్ముకోవడానికి వారికి షెడ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. కటాఫ్ తేది లేకుండా బీడీ కార్మికులకు ఫించన్ మంజూరు చేస్తామన్నారు. సంవత్సరంలోపు బోధన్ చక్కెర కర్మాగారాన్ని ప్రారంబించి కార్మిక, కర్షకుల కష్టాలను కడతేరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పోరెడ్డి గంగాధర్ నాయకత్వంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గంగా శంకర్ బోధన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, అందాపూర్ మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి గంగాధర్, డిసిసి ప్రధాన కార్యదర్శి బొర్ర పల్లన్న, సొసైటీ డైరెక్టర్ జయ రాజు, మైనార్టీ సెల్ నాయకులు రఫీ, బెల్లాల్ సతీష్, సంజీవ్, కంటిగౌడ్, అశోక్ రెడ్డి, బల్లెపు నర్సయ్య, ఖాదర్, పాషా తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

డెయిరీ ఫామ్ దగ్ధం

- సుమారు రూ.7లక్షల వరకు నష్టం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన మంగి హరీష్ డెయిరీ ఫామ్ పూర్తిగా దగ్ధం అయ్యింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు చల్లార్చాడంతో పెను ప్రమాదం తప్పింది. సుమారు రూ.7లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు మంగి హరీష్ తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో పశువుల దాణా, దాణాను తయారుచేసే సామగ్రి, 1500 గడ్డి కట్టలు, షెడ్డు మొదలుకొని సుమారు రూ.7లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. డైరీ ఫామ్ సమీపంలో ఉన్న పొలానికి నిప్పు పెట్టడం మూలంగా మంటలు డైరీ ఫామ్ వరకు వ్యాపించి ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో ప్రమాద సంఘటనకు చేరుకొని మంటలను ఆర్పడం మూలంగా షెడ్లలో ఉన్న పశువులకు ఎలాంటి ప్రాణహాని జరగలేదని బాధితుడు తెలిపాడు. పొలాలకు నిప్పు పెట్టే రైతులు కాస్త జాగ్రత్త తీసుకొని ఇతరులకు నష్టం జరక్కుండా చూడాలని పలువురు వ్యాఖ్యానించారు.


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

యువ ఓటర్లపై ఫోకస్

- వారి ఓట్లు రాబట్టుకునేందుకు ప్రధాన పార్టీల ప్లాన్‌లు
- కీలకం కానున్న కొత్తఓటర్లు
- సోషల్ మీడియా ద్వారా ఆకట్టుకునే ప్రయత్నాలు

నవతెలంగాణ-లింగంపేట్

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో యువ ఓటర్లపై ప్రధాన పార్టీలు దృష్టి పెడుతున్నాయి. యువ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రధాన పార్టీలు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తూ తమ వైపు తిప్పుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. అంతే కాకుండా యువ ఓటర్లు ఎవరికి ఓటు వేస్తే వారు గెలిచే అవకాశాలు యువ ఓటర్లపై ఆధారపడి ఉన్నాయని పలువు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 16 లక్షల 40 వేల 755 ఓటర్లు ఉన్నారు. ముఖ్యంగా జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ మూడు సెగ్మెంట్లలో యువకుల ఓట్లు అధికంగా ఉండడంతో వారు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో కీలకంగా మారనున్నారు. మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 18 నుంచి 39 ఏళ్లలోపు వారు 3 లక్షల 44 వేల 373 మంది ఉన్నారు. వీరిలో మెజార్టీ ఓట్లు ఎటువైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో ప్రధాన పార్టీలు యూత్ ఓటర్‌పై ఫోకస్ పెట్టాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గం ఆరు లక్షల 80 వేల 921 మంది ఓటర్లు ఉండగా వీరిలో 18 నుంచి 39 ఏళ్లలోపు మూడు లక్షల 44 వేల 373 మంది ఓటర్లు త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల అభ్యర్థుల భవిష్యత్తును యువత చేతిలో ఉందంటున్నారు. గెలుపోవటములు నిర్మించేది సైతం యువత అంటున్నారు. గత మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చుక్కలు చూపించింది యూత్ ఓట్లే. ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌రావు గెలుపుకు ప్రధాన పాత్ర యువ ఓట్లే పోషించాయన్నారు. అదేవిధంగా జుక్కల్ నియోజకవర్గంలో కెప్టెన్ లక్ష్మీకాంతరావు గెలుపోవటములు కీలకంగా మారాయి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఓడించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించడంలో ఆయన గెలుపొందడంలో యువత కోట్లు తీర్పునిచ్చాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఫలితాలను దృష్టిలో ఉంచుకొని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో యువత ఓట్ల కీలకం కావడంతో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ యువత ఓట్లను యువతను ఆకట్టుకోవడానికి తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తుంది. ఉద్యోగాల పేరిట ఉద్యోగ అవకాశాలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు దృష్టిలో ఉంచుకొని యువత వద్దకు వెళ్లి వివరిస్తున్నట్లు సమాచారం. భారతీయ జనతా పార్టీ దేశ భవిష్యత్తు యువతపై ఉందని పలు సభలు సమావేశాల్లో ప్రసంగించడంతో యువతపై ఫోకస్ పెడుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఉద్యోగాల భర్తీ ఉద్యోగులకు హామీల వర్షం కురిపిస్తుంది.





గెలుపోటములు యువత చేతుల్లోనే..

జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో ప్రధాన పార్టీల అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికిని గెలుపోవటములు నిర్ణయించేది యువత ఓట్లే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో యువత ఓట్ల కీలకం కావడంతో పార్లమెంట్ ఎన్నికల సైతం ఆవే జరిగే పరిణామాలు ఉన్నాయని యువత ఓట్లపై ప్రధాన పార్టీలు ఇప్పటికే ఫోకస్ పెట్టాయి. అంతేకాకుండా కొత్తగా యువకులు ఓటర్ కోసం నమోదు చేసుకోవడంతో యువత ఓట్లు పెరిగాయి. ఎల్లారెడ్డి, కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గం యువత ఓట్లు కీలకం కావడంతో ఇప్పటికే ప్రధాన పార్టీల నాయకులు యువత ఓట్లపై ఫోకస్ పెట్టి యువతను తమ వైపు తిప్పుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

18 నుంచి 19 సంవత్సరాల యువకులు జిల్లా వ్యాప్తంగా 20వేల 962 మంది ఓటర్లు ఉన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రతి నియోజకవర్గంలో 20 వేలనుంచి 4 వేల వరకు కొత్త ఓటర్లు ఉంటారని అధికారులు చెబుతున్నారు.

సోషల్ మీడియా ద్వారా ప్రచారం..

యువ ఓట్లను తమ వైపు చెప్పుకోవడానికి ప్రధాన పార్టీలో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలో సోషల్ మీడియా ద్వారా యువ ఓట్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, యువత ఉపాధితో పాట తదితర అంశాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడంతో యువత ఓట్లు మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఏదేమైనప్పటికిని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓట్లు కీలకంగా మారనున్నాయి.

బీజేపీని ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యం

- ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్

నవతెలంగాణ-కామారెడ్డి

లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) కృతనిశ్చయంతో పనిచేస్తుందని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్ అన్నారు. బీజేపీని ఓడించడానికి ఇండియా కూటమిలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పదేండ్ల బీజేపీ పాలనలో దేశానికి ఒరిగిందేమీలేదని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు కొలువులు, కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంలో విఫలమైందని, ఎలాంటి అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు.

జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. కొత్త పరిశ్రమలను నెలకొల్పలేదన్నారు. మత కలహాలు, కుల కొట్లాటలు తప్పా బీజేపీకి చేసిందేమీ లేదని. ఈ పదేండ్ల పాలన వీటి చుట్టే తిరిగిందని విమర్శించారు. మోడీ చెబుతున్న సబ్కా వికాస్ ఎక్కడా కనిపించడం లేదని ఇప్పటికీ 5 లక్షల గ్రామాలకు తాగునీటి సరఫరా లేదని గుర్తుచేశారు. అటవీ హక్కుల చట్టంతో గిరిజనులు బతకలేని పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి చేయని బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే బీజేపీకి వివిధ రాష్ట్రాల్లో ఓటింగ్ శాతం తగ్గిపోయిందని రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. దేశంలో 400 సీట్లు కాదు కదా, కనీసం సగం సీట్లు కూడా ఆ పార్టీకి రావని పేర్కొన్నారు. వామపక్షాలు బలపడటం ప్రజాస్వామ్యానికి రక్ష అని, రానున్న పార్లమెంటు ఎన్నికలో రెండు అంకెల స్థానాలు గెలిచి లోక్ సభ అడుగుపెడుతామని ధీమా వ్యక్తం చేశారు. జహిరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ షెట్కర్ , తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. సురేష్ షెట్కర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో సురేష్ షెట్కర్ కు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్, ప్రభు, పోషెట్టి, మద్దుద్ ఆలీ, రాజు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యాశాఖ కమిషనర్‌పై
చర్య తీసుకోవాలి

- టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్క జనార్దన్ డిమాండ్

నవతెలంగాణ-భీంగల్

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌ను ఆ బాధ్యతలనుండి తొలగించాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్క జనార్దన్ డిమాండ్ చేశారు. భీమ్‌గల్‌లో ఆదివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సెప్టెంబర్‌లో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపునకు ఆటంకంగా ఉన్న టెట్ పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని పదేపదే ప్రాతినిధ్యాలు చేసినా దరిమిలా ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ రాసి రహస్యంగా ఉంచారని ఆయన ఆరోపించారు. ప్రధానోపాధ్యాయులకు పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనపుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8 న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసిక ఆందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్ కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయలు వథా చేయించారని పాఠశాల విద్యా కమిషనర్ వైఖరి పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత మూడు సంవత్సరాలుగా పాఠశాల విద్యా కమీషనర్ పనితీరు బాగా లేదని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు అంతేకాదు చివరికి ప్రజా ప్రతినిధులతో సైతం సరిగా వ్యవహరించటం లేదని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై సహేతుకమైన వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి కొరత లేకుండా చూడాలని, సర్వీసు పర్సన్స్‌ను నియమించాలని ఆయన కోరారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గురుకులాల్లో బదిలీలు, పదోన్నతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆయప డిమాండ్ చేశారు. అలాగే

పెండింగ్ లో ఉన్న నాలుగు వాయిదాల కరవుభత్యాలను విడుదల చేయాలని, గత పిఆర్సీ బకాయిలతో సహా ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

పార్టీలకతీతంగా సేవ చేసిన వ్యక్తి బుద్దె రాజేశ్వర్

- సంస్మరణ సభలో పలువురు వక్తలు

నవతెలంగాణ-బోధన్

పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేసిన వ్యక్తి బుద్దె రాజేశ్వర్ అని బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలో బుద్దె రాజేశ్వర్ సంస్మరణ సభ ఆయన అభిమానులు ా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుద్దె రాజేశ్వర్ అనతి కాలంలోనే జనం మెచ్చిన నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. నిరుపేదకైనా అత్యవసర వేళలో ఆస్పత్రికి తీసుకెళ్లి వారి బాగోగులు చూసుకునే నాయకుడిగా బుద్దె రాజేశ్వర్ గుర్తింపు పొందారని కొనియాడారు. నిజమైన నాయకత్వానికి నిదర్శనం బుద్దె రాజేశ్వర్ అని తెలిపారు. ఆయన గొప్పతనానికి విలువకట్టలేనిదన్నారు. టిడిపి పార్టీలో తమతో బుద్దె రాజేశ్వర్‌ది 30 సంవత్సరాల అనుబంధమని మండవ వెంకటేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. సాలూరా లిఫ్ట్ కోసం ఎంతో శ్రమించారని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో చివరి వరకు గడిపిన వ్యక్తి బుద్దె రాజేశ్వర్ అని పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన మరణ వార్తను తాను నమ్మలేకపోయానన్నారు. రాజకీయంగా ఎదిగిన ఆయనకు సన్మాన సభ చేయవలసి ఉండగా సంస్మరణ సభ చేయడం తీవ్రంగా కలిచి వేస్తుందన్నారు. టిడిపి పార్టీలో నమ్ముకున్న వ్యక్తిగా పనిచేశారని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. అందరిని కలుపుకుని పోయే తత్వం బుద్దె రాజేశ్వర్‌ది అని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగ శంకర్, మాజీ ఏఎంసి చైర్మన్ విఆర్ దేశాయి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ శరత్, గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా, మాజీ జెడ్పిటిసిలు అల్లె లావణ్య, ఇల్తెపు శారద, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బుద్దె రాజేశ్వర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
సోమవారం | మే 6, 2024 | www.navatelangana.com

44వ వారం స్వచ్ఛ కాలనీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రెండు గంటలు అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమం 44వ వారం శ్రమదానం చేశారు. కాలనీ లోని అంతర్గత రోడ్డుకు ఇరువైపుల పెరిగి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న చెట్ల కొమ్మలను కట్టర్‌తో కత్తిరించారు. ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్తాచెదారాన్ని కాల్చేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్ మాట్లాడుతూ స్వచ్ఛ కాలనీగా అవార్డు పొందిన తమ జర్నలిస్ట్ కాలనీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మున్సిపల్ పాలక వర్గం ప్రత్యేక నిధులను మంజూరు చేసి ప్రోత్సహించాలని కోరారు. కాలనీ ఉపాధ్యక్షులు సుంకే శ్రీనివాస్, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి కొంతం రాజు, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఘనపురం సంతోష్, కాలనీ పెద్దలు కుమార్, ఎస్సారెస్పీ డి ఇ గణేశ్, యువజన కాంగ్రెస్ నాయకుడు బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1991-92 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి, విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం గ్రూప్ ఫోటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు. 32 సంవత్సరాల తర్వాత కలిసి చదివిన మిత్రులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యోగ క్షేమాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు.

హనుమాన్ మందిరానికి కుర్చీల వితరణ



కుర్చీలను వితరణ చేసిన గోపికృష్ణ, శశిధర్

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో హనుమాన్ మందిరంలో ఆదివారం స్పాన్సర్స్ పట్వారీ గోపికృష్ణ, పిట్ల శశిధర్ 20 కుర్చీలు వితరణ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు మాట్లాడుతూ హనుమాన్ మందిర అభివృద్ధిలో భాగంగా మా వంతు సహకారంగా కుర్చీలను అందజేశామని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన వార్డు కౌన్సిలర్ ప్రముఖ న్యాయవాది ఖాందేశ్ సంగీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. రోటరి సేవలు ఆదర్శణీయమని అభినందించారు. అనంతరం హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు పోహర్ విట్టోభ శేఖర్ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పట్వారీ తులసి కోశాధికారి లక్ష్మీనారాయణ మాజీ అధ్యక్షులు పుష్కర్ రావు, చౌటి లింబాద్రి, గోనె దామోదర్, ఖాందేశ్ సత్యం , హనుమాన్ ఆలయ కమిటీ కార్యదర్శి నూకల శేఖర్, కోశాధికారి కర్తన్ నవీన్, భాస్కర్, చౌక లింగం, దత్తాద్రి, పిట్ల శ్రీధీర్,తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

నిజామాబాద్ లో జరిగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభకు బాల్కొండ మండల పరిధి నుంచి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు. అంబటి నవీన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వెళ్లిన వారిలో బీజేపీ నాయకులు తోట చిన్నయ్య, రామన్ శివ, నక్కల గణేష్, ఎయిర్‌ప్రవీన్, భూమేష్, పవన్, రాము, ప్రశాంత్, బీజేపీ నాయకులు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలం పచ్చలనడుకుడ గ్రామానికి చెందిన పలువురు పెద్ద ఎత్తున ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ నచ్చన్న గారి గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ జెల్ల భూమన్న, గోర్తె చక్రపాణి, నెహ్రూ, కుర్మ రాజేందర్, ప్రతాప్, నర్సయ్య మరో 100మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి, టక్కరి గంగాధర్, నర్సారెడ్డి, నాని, చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో బీఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్‌లో చేరిన మండల ప్రధాన కార్యదర్శి



కాంగ్రెస్‌లో చేరిన మండల ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-బాల్కొండ

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాల్కొండలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆదివారం మోర్తాడ్‌లోని ప్రజా నిలయంలో బాల్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ మాజీ ఉపసర్పంచ్ దివాన్ వెంకటేష్, గడ్డం రవి, ముజీబ్, ఎబి నగర్ బిఆర్ఎస్ నాయకులు, మైనారిటీ నాయకులు సుమారు 100 మంది బాల్కొండ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించే విధంగా కృషి చేయాలని సునీల్ కుమార్ వారిని కోరారు.

విద్యుత్ భద్రతపై అవగాహన



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

విద్యుత్ భద్రత వారోత్స వాల్లో భాగంగా మండల కేంద్రంలో మండలంలోని పలు గ్రామాలలో రైతులకు, వినియోగ దారులకు విద్యుత్ భద్రత పై అవగాహన సదస్సులు నిర్వహించినట్టు ట్రాన్స్‌కో ఏఈ ప్రసాద్ రావు తెలిపారు. కరపత్రాలు, పంచి ముఖ్యమైన కూడళ్లలో వాల్ పోస్టర్స్ అతికించారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎఈ ప్రసాద్ రావు, లైన్ ఇన్స్పెక్టర్ రాంచందర్, సిబ్బంది ఉత్తేజ్, రమేష్, సంతోష్, బలరాం, రంగ్య తదితరులు పాల్గొన్నారు.

మండే కాలానికి పండంటి ఫలాలు

నవతెలంగాణ-ఆర్మూర్

వచ్చే పండ్లను తీసుకోవడం ద్వారానే పరిపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. వీటిలో ఎన్ని పోషక విలువలు ఉన్నాయో తెలుసుకునేందుకే నవతెలంగాణ ప్రత్యేక కథనం..



పుచ్చకాయతో చలువ....

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లపరచ డంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్ బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం ఏ విటమిన్‌గా మార్చుకుంటుంది. నీటి శాతం ఎక్కువగా ఉండడంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా త గ్గించి చల్లపరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్ లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

వేడిని తగ్గించే కర్బూజా...

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజా దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజాలో లభిస్తుంది. ఆకలి మందగించటం, బరువు తగ్గడం, మలబద్ధకం మూత్రనాళాల సమస్యలు, ఎసిడిటీ, అల్సర్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకొని తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఆకలి పెంచడంతో పాటు అలసట తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీలో రాళ్ల ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ సి పోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతుంది.

సాటిలేని ఆపిల్....

రోజుకు ఆపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచే బ్యాక్టీరియా సంఖ్య ను బాగా పెంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే ఈ బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేది సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు.

మామిడి పండ్ల మజా...

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గొప్ప గుణం ఉంది. వేసవిలో అందరూ ఇష్టంగా తినే మామిడిపళ్లలో 15శాతం చక్కెర, మాంసకృతులు, ఏ బి సి విటమిన్లు, పిండి పదార్థాలు, కాల్షియం, ఇనుము, మెగ్నీషియం, బాస్వరం, పొటాషియం, మామిడిపళ్లలో ఉంటాయి.

పైనాపిల్.. సపోట.. కమలం..

పైనాపిల్‌లో బోలెడన్ని పోషక విలువలు ఉన్నాయి వేసవిలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా వినియోగిస్తారు. సపోటా మంచి పౌష్టికాహారంగా వైద్యులు చెబు తారు. కాల్షియం ఐరన్లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. ఈ పండు లో నీటి నిల్వ ఎక్కువగా ఉండడంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది .జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్న శరీరానికి ఎంతో మేలు చేసే పండు గా సపోటాకు పేరుంది. ప్రధానంగా వేసవి శీతాకాలంలో చర్మం పొడి భారతు ఉంటుంది. ఇలాంటి సమ యాల్లో కమల పండు రక్షణగా నిలు స్తుంది. ఈ పండులో కెరటోనాం యిడ్స్ ఎక్కువగా ఉండడంతో శరీరా నికి ఎంతో మేలు చేకూరుతుంది.

వేసవిలో సాటిలేని నిమ్మ...

రోగ నిరోధక శక్తిని ఇనుమ డింప చేయడంలో నిమ్మకు మరేపం డు సాటి రాదు. సి విటమిన్ ఎక్కువ గా ఉండే నిమ్మ పండు జలుబు చేసిన వారికి చాలా మంచిది. జీర్ణ క్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. ఎండాకాలంలో నిమ్మరసం ఎంతో ఉపశమనం ఇవ్వడంతోపాటు వడదెబ్బ నుంచి కాపాడుతుంది.

అరటి, దానిమ్మ, బత్తాయి, జామ, ద్రాక్ష..

అరటిపండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పనిచేస్తుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడా లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతిరోజు ఒక గ్లాసు తాగితే రక్తహీనత నుంచి బయట పడవచ్చు. ఈ పండు వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. విటమిన్ సి లోపంతో వచ్చే స్కర్వి వ్యాధిని అరికట్టడంలో బత్తాయి బా గా పనిచేస్తుంది. క్రమం తప్పకుండా తీసుకుంటే చర్మంపై ఏర్పడే మచ్చల్ని పోగొడుతుంది... జామ పండులో ఆంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యా నికి ఎంతో మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణ పెంచే గుణముంది. శరీర వ్యవస్థలో కీలకమైన పాత్ర పోషించే మూత్రపిండాల ఘనితనాన్ని పెం చడంతో పాటు కిడ్నీలో రాళ్ల రాకుండా ఈ పండ్లు కాపాడు తాయి. ఈ పండులో విటమిన్ సి తో పాటు కె కూడా అందుతుంది.

చిన్నప్పటినుంచే పండ్లను అలవాటు చేయాలి



ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో చిన్న పిల్లలతో ఎండలలో ప్రయాణం చేయవద్దు. సన్ స్ట్రోక్ తగిలే ప్రమాదం ఉంటుంది. సీజనల్ పండ్లను పిల్లలకు చిన్ననాటి నుంచే అలవాటు చేయాలి..

బి తేజస్వి, చిన్న పిల్లల వైద్య నిపుణురాలు, లాలన పిల్లల హాస్పిటల్ ,ఆర్మూర్.

ముప్కాల్ వాసికి అరుదైన గౌరవం



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ముప్కాల్

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కోమటిరెడ్డి గంగాధర్ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, పీడీ రాజ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కోమటిరెడ్డి గంగాధర్ (కబడ్డీ గంగాధర్) ఎన్నిక పట్ల ముప్కాల్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి జిల్లా క్రీడాకారులను రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగేలా చూడాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, కబడ్డీ క్రీడాకారులు మోతె గంగారెడ్డి, గడ్డల గంగారాం, గంగారాజ్, హరీష్, ముస్కు శ్రీను, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రసింహ మరణం
మున్సిపల్ కార్మిక ఉద్యమానికి తీవ్ర నష్టం

- సిఐటియు నాయకుల సంతాపం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్‌లో పని చేస్తున్న చంద్ర సింహ మరణం తీవ్ర నష్టమని మున్సిపల్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ తమ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన భౌతికకాయంపై సిఐటియు జెండాను ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చంద్రసింహ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియ న్(సిఐటియు) పక్షాన మొదటి నుండి నికరంగా నిలబడి కార్మికుల హక్కులు, వాళ్ల సంక్షేమం కొరకు ముందుండి పోరాడిన వ్యక్తి అని అన్నారు. ఆయన మరణం మున్సిపల్ ఉద్యమానికి, సిఐటియుకు తీవ్ర నష్టమని అన్నారు. ఆయన ఏ కార్మికుడు తన సమస్యను చెప్పిన వెంటనే స్పందించి వారికి అండగా నిలబడే మనస్తత్వం కలవాడని తెలిపారు. అంత్యక్రియల్లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిర్పలింగం, యూనియన్ జిల్లా నాయకుడు భూపతి, ఏక్‌నాథ్, సంతోష్ సింగ్, మోహన్ తదితరులతోపాటు కార్మికులు. ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



చంద్ర హంహ పార్థివదేహం వద్ద సిఐటియు నాయకుల సంతాపం

మేడే వారోత్సవాలు



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ టిఎన్టియుసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే జెండా, సన్మాన కార్యక్రమం ఆదివారము జిల్లా పార్టీ కార్యాలయం లో టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి కోయేడి నర్సింలు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు గంగా సాగర్ ఆహ్వానించగా కోయేడి నర్సింలు గౌడ్ జెండాను ఆవిష్కరణ చేశారు. భవన నిర్మాణం, బీడీ కార్మికులు, మధ్యాన్న భోజనం, వెల్డింగ్, టైలరింగ్, ఆశ వర్కర్, డెకొరేషన్, సినీ కార్మిక రంగాల వ్యక్తులకు సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలు,జిల్లా ప్రధాన కార్యదర్శి రెంజర్ల సురేష్, పార్టీ ఇంచార్జ్ వినోదకుమార్, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి కోయేడి నర్సింలు గౌడ్, మాజీ జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు ఎండీ రఫీక్ ఖాన్, పట్టణ అధ్యక్షులు అంబిక సత్యనారాయణలు మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాలకు స్ఫూర్తి కి నిదర్శనం మే డే అని అన్నారు. అమెరికా లోని చికాగో నగరంలో 8 గంటల పని దినాల సాధన కోసం ప్రాణాలను అర్పించి రోజును మే డే ప్రపంచవ్యాప్తంగా నిర్వహిచుకుంటారని వారికి జోహార్లర్పించారు. టిఎన్టియుసి కార్యకర్తలు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపిని ఓడించాలి

- సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు బి.భూమన్న అన్నారు. సిపిఐ(ఎం- ఎల్) న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో శ్రద్ధానంద్ గంజ్ కూరగాయల మార్కెట్లో ఇండియా కూటమి అభ్యర్థులకు గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు రుణమాఫీ చేశారని అన్నారు. మందిర్ మసీదు పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే ప్రభుత్వ సెక్టార్ సంస్థలు మొత్తం ప్రైవేట్ పరం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ అయితే రిజర్వేషన్లు వర్తించవని భవిష్యత్తులో సామాన్యులకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. కావున పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూడా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నగర నాయకులు శివకుమార్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ , పివైఎల్ నగర నాయకులు భాస్కర్, పార్టీ శ్రేణులు వీరయ్య రాజు, శ్రీనివాస్, వకీల్,పేరోజ్, రమేష్,శంకర్, విజయ్, సుల్తాన్, దరి, ధర్మయ్య సునీల్ , కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

అరుణోదయ రామారావు స్ఫూర్తితో
ఫాసిస్టు మోడీ విధానాలను ఓడిద్దాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అరుణోదయ రామారావు జీవిత స్ఫూర్తితో పాటల సైన్యాన్ని నిర్మించి మతోన్మాద ఫాసిస్టు మోడీ విధానాలను ఓడిద్దామని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు కళాకారులకు పిలుపునిచ్చారు. రామారావు ఐదవ స్మారక సభను నిజామాబాద్ నగరంలోని కోటగల్లిలో నీలం రామచంద్రయ్య భవన్లో జిల్లా అధ్యక్షులు వి.సూరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో అరుణోదయ దాసు ప్రజానాట్యమండలి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సిర్పలింగయ్య లు పాల్గొని ప్రసంగిస్తూ, జననం మరణం సహజమేనని, ప్రజల కోసం జీవించడమే ఉన్నతమని వారు అన్నారు. రామారావు స్వరం దోపిడి పై యుద్ధభేరి మోగించిందని తెలిపారు. ఆయన తన పాట, ఆట, బుర్రకథ లాంటి కళా రూపాలతో జనాన్ని జాగృతం చేసి ఉద్యమాలకు చేయూతనిచ్చారని కొనియాడారు. కళా రూపాలను శ్రామిక జన విముక్తి కోసం ఆయుధంగా రామారావు ఉపయోగించారని తెలిపారు. గోదావరి లోయ పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రామన్న ఆలాపనలు, క్రియాశీల పాత్ర మరువలేమని అన్నారు. సభలో అరుణోదయ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నాయకులు దాల్మల్కి పోశెట్టి, రంజిత్, భారతి, వి.పద్మ, సాయ రెడ్డి బండమీది నరసయ్య, ప్రజా సంఘాల నాయకులు సూర్య శివాజీ, కాజా, శివకుమార్, దేవ స్వామి, నడిపి భూమన్న,కృష్ణ గౌడ్, చిన్నయ్య, గౌతమ్ ,రాజేశ్వర్, ప్రిన్స్, వి సత్యం, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు

సమ సమాజ నిర్మాణమే కారల్ మార్క్స్‌కు నివాళి

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)



కారల్ మార్క్స్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ జయంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఆవరణలో విప్లవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ కారల్ మార్క్స్ 1818 మే 5న జర్మనీలో జన్మించాడన్నారు. బెర్లిన్ యూనివర్సిటీ నుండి 1841 లో డాక్టరేట్ సాధించిన మార్క్స్ , అనతికాలంలోనే ప్రపంచం గర్వించదగ్గ మహామేధావిగా ఎదిగాడన్నారు. మార్క్స్ విస్తృతమైన పరిశోధనలు, కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడి రచనలు చరిత్ర గతిని మార్చి, నూతన చరిత్రను నిర్మించాయన్నారు. మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం మార్క్సిజమే దారి చూపుతుందని తెలిపారని అన్నారు. సమ సమాజాన్ని నిర్మించడమే కారల్ మార్క్స్ కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నరేందర్, డివిజన్ సహాయ కార్యదర్శి సాయ గౌడ్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు మల్లేష్, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గణేష్, పార్టీ డివిజన్ నాయకులు బి. మురళి, కల్పన, మోహన్, విఠల్ ప్రజా సంఘాల నాయకులు సాయిబాబా, జలంధర్, భాస్కరస్వామి, లలిత అమూల్య, గంగాధర్, గోపి, సునీల్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని గ్రామాల్లో గడపగడపన, బైక్ ర్యాలీలతో ఆదివారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, ఇన్చార్జి అధ్యక్షులు మద్దికుంట నరసగౌడ్ ఆధ్వర్యంలో రెడ్డి పెట్, స్కూల్ తాండ, బట్టు తాండ, జగదాంబ తండాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బైక్ ర్యాలీ నిర్వహించారు. చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి నాయక్, చందర్ నాయక్, నాయిని నర్సింలు, సలావత్ తిరుపతి, గంగావత్ సంతోష్ నాయక్, బోజు నాయక్, విఠల్ నాయక్, ఈర్షద్, కుమ్మరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొనసాగిన హెూం ఓటింగ్

నవతెలంగాణ- కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో ఆదివారం సైతం హెూం ఓటింగ్ కొనసాగింది. వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని నరసన్నపల్లిలో వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసీఐ నిబంధన మేరకు ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్, పోలీస్ కానిస్టేబుల్ తో కలిసి వెళ్లిన హెూమ్ ఓటింగ్ బృందం కంపార్ట్మెంట్ ఏర్పాటు చేసి గోప్యతగా ఓటు వేయించి వీడియో చిత్రీకరణ చేశారన్నారు.



ఓటు వేస్తున్న వృద్ధుడు

మైనారిటీలపై మోడీ దుష్ప్రచారం మానుకోవాలి

- ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్

నవతెలంగాణ-కామారెడ్డి

'దేశంలో మైనారిటీలు పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వెనుకబాటుతనం వంటి సమస్యలతో సతమతమవుతున్నారు. ఇవేవీ పట్టించుకోకుండా, వాస్తవాలను మరుగుపరిచి బిజెపి మైనారిటీలపై అబద్దాలతో, అసత్యాలతో విషప్రచారం చేస్తున్నది. లౌకిక వాదాన్ని, మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్నదని' ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ అన్నారు. కామారెడ్డిలో ఆదివారం ఆవాజ్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ హాజరై మాట్లాడారు. 'రాష్ట్రంలో లౌకిక, ప్రజాస్వామ్య విలువలు ప్రచారం చేస్తూ, మత సామరస్యం, మైనారిటీల రాజ్యాంగ బద్ద హక్కుల కోసం ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పని చేస్తున్నది. మైనారిటీలను పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వెనుకబాటుతనం నుండి బయటికి తీసుకురావడానికి ఏంతో కృషి చేస్తున్నదన్నారు. విద్య ఉపాధి శిక్షణ వంటి కార్యక్రమాలపై కేంద్రీకరించి పనిచేస్తున్నది. ముస్లిం మహిళలకు మెహందీ డిజైనింగ్, బ్యూటీషియన్ శిక్షణ, టైలరింగ్ శిక్షణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నాం అన్నారు. మురికి వాడలలో నివశించే పేద ముస్లిం పిల్లలలో డ్రాపౌట్స్ ను గుర్తించి వారికి 6,7,8 తరగతులలో శిక్షణ ఇచ్చి తిరిగి వారిని రెగ్యులర్ స్కూల్లో చేర్పిస్తున్నాము అని , ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సహాయం చేయడం, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. కామారెడ్డి జిల్లాలో ఈ కృషిని విస్తరించడానికి జిల్లా కమిటీ ఏర్పాటు చేయడానికి ఈరోజు సమావేశానికి తాను ముఖ్య అతిథిగా వచ్చినట్టు తెలిపారు.



మాట్లాడుతున్న అబ్బాస్

ఆవాజ్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక

ఆవాజ్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా మాక్సుద్ ఆలీ, కో కన్వీనర్ గా ఖలీల్, కమిటీ సభ్యులుగా ఫీర్దోజ్, గౌస్, ఖలీం, మహబుబ్ , అస్లాం, హైమద్, మహ్మద్ సజాదూళ్ళ తదితరులను ఎన్నుకున్నారు.

రక్తదానం అభినందనీయం

హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దెల శ్రీనివాస్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో సమాజ సేవకులు, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సంద ర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఆదివారం నిర్వహించిన మెగా రక్తశిబిరం విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జైళ్లశాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం 82 మంది రక్తదాతలు రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని,కామారెడ్డి రక్తదాతల సమూహం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలు,డాక్టర్ వేదప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, జమీల్ హైమద్,ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణ,కిరణ్,శ్రీకాంత్ రెడ్డి,రంగ కిషన్,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి,నవీన్,నరేందర్,రాజా గౌడ్,సాయి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న పలువురు

ఓటేసిన అధికారులు

- పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు

నవతెలంగాణ-కామారెడ్డి/మద్నూర్

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలీసు అధికారులు ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కామారెడ్డి ఆర్ డి ఓ కార్యాలయం, మద్నూరు, ఎల్లారెడ్డి తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. జిల్లాలో 4,546 మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, పోలీస్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకొనుటకు వీలుగా ప్రతి నియోజక వర్గంలో ఒక ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా శని ఆదివారాలలో పిఓలు పోలీస్ అధికారులు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇతర పోలింగ్ సిబ్బంది మాత్రం సోమ, మంగళవారాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును ఆయా నియోజకవర్గాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో వినియోగించుకోవలసిందిగా కలెక్టర్ సూచించారు.



కామారెడ్డిలో ఓటు వేస్తున్న ఉద్యోగులు



ఓటుహక్కు వినియోగించుకుంటున్న డోంగ్లి ఎమ్మార్వో

పోస్టల్‌బ్యాలెట్‌తో ఓటు హక్కు వినియోగం

మద్నూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు పోస్టల్‌బ్యాలెట్‌తో ఓటు వేసే సౌకర్యం కల్పించారు. దీంట్లో భాగంగా జుక్కల్ నియోజకర్గానికి చెందిన అధికారులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా డోంగ్లి తహసీల్దార్ రేణుకచౌహన్ ఆదివారం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మభ్యపెట్టే బీజేపీకి గుణపాఠం చెప్పాలి

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ
- రైల్వేలైన్, స్టేషన్‌లు ఏర్పాటు చేస్తాం
- ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నవతెలంగాణ - కామారెడ్డి

మాయ మాటలతో మభ్య పెట్టే బిజెపి కి గుణపాఠం చెప్పవలసిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అని, దీనికి ప్రతి కార్యకర్త కృషి అవసరం అన్నారు. వివిధ పార్టీల నుండి ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లోకి పెద్దఎత్తున చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీలన్నీ ఖాళీ అవుతున్నాయన్నారు. జహీరాబాద్ పార్లమెంట్లో సురేష్ షెట్కర్ గెలుపు ఖాయం అని అన్నారు. నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చరో యువకులు తెలుసుకోవాలన్నారు. అందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేసే సురేష్ షట్కార్ ను గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గల్ఫ్ కార్మికులకు అండ గా నిలిచేది పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని ప్రజలు ఈ విషయాలన్నీ ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండలంలోని వాడి గ్రామంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం జోరుగా నిర్వహించారు. పార్టీ అభ్యర్థి సురేష్ షట్కార్ ను ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత రావు వెంకటి తోపాటు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కామారెడ్డి : కామారెడ్డి నియోజకవర్గం కామారెడ్డి రూరల్ నుండి పాతరాజంపేట్, ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు సుమారు 60 మంది రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరరు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ కు మీ ఓట్లు, మీకు సంబంధించిన వారితో ఓట్లు వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలిలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరికలు

జుక్కల్ : జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిన్న శనివారం రాత్రి జుక్కల్ మండలంలోని గుల్ల, గుల్ల తాండ, చిన్న గుల్ల గ్రామాలలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, బీఆర్ఎస్ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అంతకుముందు ఎమ్మెల్యేను గుర్రంపైన ఊరేగింపుగా తీసుకెళ్లి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ అస్పత్ వార్ వినోద్, సీనీయర్ నాయకుడు కేమ్రాజ్ కల్లాలీ, మాజీ సర్పంచ్ కలకర్ణి రమేష్ దేశాయి, మాజీ ఎంపిపి లక్ష్మన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం కోసం సురేష్‌షెట్కార్ పోరాడారు : టీజేఎస్

కామారెడ్డి : కామారెడ్డిలో టీజెఎస్ పార్టీ నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా టీజెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కోసం సురేశ్‌షెట్కార్ పోరాడారని పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్ నేత కాంగ్రెస్ నాయకులు రావిపాటిల్, రాజేష్, శ్రీకాంత్ (పండు),మనోహర్, బాబు, ఆంజనేయులు, నాగరాజు, పోచయ్య, నాగరాజు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగంపేట్‌లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తాం : మదన్‌మోహన్

లింగంపేట్ : లింగంపేట మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తామని కామారెడ్డి నుండి బీదర్ వరకు రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం లింగంపేట మండలంలోని మోతే గ్రామం నుండి బైక్ ర్యాలీ ఎన్ని ప్రారంభించారు. మండలంలోని మోతే గాంధీనగర్ ముస్తాపూర్ ఒంటరిపల్లి సూరాయపల్లి కన్నాపూర్ ఐలాపూర్ లింగంపేట్ ఎక్కపల్లి సజనపల్లి శెట్టిపల్లి సంగారెడ్డి పరమల్ల రాంపూర్ జల్దిపల్లి భవానిపేట్ మంబోజిపేట్ కొండాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.

జిల్లాలో వెనుక బడిన ఎల్లారెడ్డి నియోజక వర్గం అభివృద్ధి చేయడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారుజ లింగంపేట్ మండలంలో 50 ఎకరాల పరిధిలో ఐటీ స్కిల్ డెవలప్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. కామారెడ్డి నుండి బీదర్ కు రైల్వే లైన్ ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించ నున్నట్లు తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో సురేష్ షెట్కార్‌ను గెలిపిస్తే ఇద్దరం కలిసి అధిక నిధులు మంజూరు చేసి నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ లింగంపేట జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి సర్పంచులు రాజయ్య రాజశేఖర్ రెడ్డి నాగరాజు రమేష్ రామ్ రెడ్డి గోపాలరావు ప్రెసిడెంట్ దశరథ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





కామారెడ్డి : కాంగ్రెస్‌లో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న షబ్బీర్.. లింగంపేట్‌లో బైక్ ర్యాలీ చేపట్టిన మదన్‌మోహన్‌రావు

కాంగ్రెస్ అభ్యర్థినిని గెలిపించండి

పిట్లం : కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ రామ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏనుగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, చిప్ప శివ, ఇమ్రోజ్, కుమ్మరి రమేష్, మునీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

పొతంగల్ : మండల కేంద్రంలో బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పోతంగల్ ఎంపిటిసి కేశ వీరేశం, సుదం ధనరాజ్, తరుణ్, మన్సూర్, బజరంగ్ దత్తు, కాలేధ్ బాయ్, సంజు పటేల్, గంధపు గంగులు, ఆమద్ భాయ్, పాగలి నవీన్, కాజా మొయినావుద్దీన్, వార్డ్ నెంబర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపేట్ మండలంలో ఇంటింటా ప్రచారం..



పోతంగల్‌లో కాంగ్రెస్ మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ

పేదలకు కాంగ్రెస్ పార్టీ అండ

జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు ఎల్లవేళల అండగా ఉంటుందని, బిజెపి పార్టీ బడా వ్యాపారవేత్తలకు కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తుందని, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ప్రజలను కోరారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం జుక్కల్ నియోజకవర్గంలోని మండలంలోని అంతాపూర్ పెద్ద తడగూర్ చిన్న తడగూర్ ఖరగ్ గ్రామాల్లో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరాస్ సాయిలు, పెద్దతడుగూరు నాయకులు కొండా వార్ రాజు, కొండ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని గిద్ద మాజీ సర్పంచ్ ప్రభులింగం ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీ రెడ్డి, మహేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా అందజేశారు. అనంతరం మద్దికుంట శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన పూజారి జంగం ప్రభాకర్ మాతృమూర్తి మృతి చందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు నిశాంత్, కనుగందుల నవీన్, తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపెట్ మండల కేంద్రంలోని పోతాయిపల్లి గ్రామ బీజేపీ అధ్యక్షుల అంజయ్య తండ్రి ఇటీవల మరణించారు. ఆదివారం సెన్సార్ బోర్డు మాజీ డైరెక్టర్ అతిమముల రామకృష్ణ గుప్తా ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మండల బీజేపీ ఉపాధ్యక్షులు అనిల్ , లేగ్గేల రాజు, ప్రశాంత్, సాయిలు , శ్రావణ్ బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడుని గెలిపించుకుందాం

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల దుర్గారెడ్డి



బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తున్న దుర్గారెడ్డి

నవతెలంగాణ-నిజాంసాగర్/నాగిరెడ్డిపేట్

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న గాలి అనిల్ తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించాడని, మన ఉద్యమకారుడుని గెలిపించుకుందాం అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల దుర్గారెడ్డి అన్నారు. మండలంలోని మల్లూరు, మల్లూరు తండా, బ్రహ్మనపల్లి గ్రామాలలో మండల నాయకులు పట్లోళ్ల దుర్గారెడ్డి గడపగడపకు తిరిగి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాల గురించి, కెసిఆర్ చేసిన అభివృద్ధి గురించి ఆదివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన గాలి అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు తెలియజేశాడు. ఎంపీ ఎన్నికల్లో గాలి అనిల్‌ను గెలిపిస్తే జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధికై పార్లమెంట్లో గలమెత్తుతాడని అలాగే బాన్సువాడలో రైల్వే స్టేషన్ వచ్చేలా కృషి చేస్తాడని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తానని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రుణమాఫీ డిసెంబర్ 9న చేస్తున్న అని చెప్పి రైతులకు మోసం చేశాడని ఆయన అన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, మల్లూరు సొసైటీ చైర్మన్ కళ్యాణి విఠల్‌రెడ్డి, బాబు సెట్, గైనీ విఠల్, రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఆదివారం రోజు బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య జెడ్పిటిసి సభ్యుడు మనోహర్ రెడ్డి తోపాటు ఎంపీటీసీ శ్రీనివాస్ కిచ్చయ్య గారి రాజిరెడ్డి, లక్ష్మయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల మరింత వేగవంతం చేయాలి

నవతెలంగాణ-గాంధారి

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఆదివారం గాంధారి మండలంలోని గుర్జల్, బ్రాహ్మణపల్లి, గాంధారి లలో కొనుగోలు కేంద్రాలను ,గాంధారి లో పంచ కృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, కేంద్రాల్లో వసతులు, డబ్బు చెల్లింపుపట్ల రైతులను ఆరా తీయగా వసతులు బాగున్నాయని , కొనుగోలు జరిగిన మూడు రోజులలోగా డబ్బులు మా ఖాతాలో పడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రాలలో రైతులకు నీడ, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాబోయే మూడు రోజులలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున కేంద్ర నిర్వాహకులు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాత్రి పొద్దు పోయాక కూడా ధాన్యం కొనుగోలు చేస్తూ ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని, మిల్లర్లు కూడా వెంటనే ధాన్యం అన్ లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపే విధంగా మానిటరింగ్ చేస్తూ వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి 48 గంటలలోగా రైతులఖాతాలో డబ్బులు జమచేసేలా చూడాలన్నారు.

రైస్ మిల్లర్లు హమాలీలను ఎక్కువ సంఖ్యలో పెట్టుకొని మిల్లులకు లారీలు వచ్చిన వెంటనే అన్ లోడ్ చేసుకొని ట్రక్ షీట్ జారీ చేయాలన్నారు 2023క్కు 24 ఖరీఫ్ కు సంబంధించిన సి ఎం ఆర్ బియ్యాన్ని మిల్లు సామర్థ్యం మేరకు మరాడించి నిర్దేశించిన గడువులోగా భారత ఆహార సంస్థకు చేరవేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల డిప్యూటీ తహసీదారులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రోడ్ షో ఉన్నందున నగరంలో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని పోలీస్ కమిషనర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ నుండి వచ్చే ఆర్టీసీ వాహనాలు అర్సపల్లి రైల్వే గేట్, కొత్త కలెక్టరేట్ మీదుగా కంఠేశ్వర్ బై పాస్, ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ ద్వారా బస్సు స్టాండ్ చేరుకోవాలని పేర్కొన్నారు. బోధన్‌కు వెళ్లే ఆర్టీసీ వాహనాలు రైల్వే ఫ్లైఓవర్, శివాజీ చౌక్, నిజాం కాలనీ, అర్సపల్లి మీదుగా వెళ్ళాలని తెలిపారు. మాధవనగర్ నుండి బోధన్‌కు వెళ్లే వాహనాలు పూలాంగ్ సర్కిల్, ఆర్ఆర్ చౌరస్తా, వర్ని చౌరస్తా, ఖిల్లా చౌరస్తా, ఈద్గా రోడ్, గోశాల రోడ్, అర్సపల్లి నుండి వెళ్ళాలని అన్నారు. మీటింగ్‌కి వచ్చే వాహనాలకు ఆర్మూర్, డిచిపల్లి వైపు నుండి మీటింగ్ వచ్చే బస్సులకు సిఎస్ఐ గ్రౌండ్, ఎక్సిబిషన్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకొవాలని, బోధన్ వైపునుండి మీటింగ్ వచ్చే వాహనాలు శైలజ గ్రౌండ్, ఖిల్లా జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకొవాలని తెలిపారు. నగర ప్రజలు, మీటింగ్‌కు వచ్చే వాహనాలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

నెహ్రూ నగర్‌లో ప్రచారం

నవతెలంగాణ-ఎడపల్లి



రెజ్లర్ నేహాబేగంను సన్మానిస్తున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్ధతుగా మండలంలోని నెహ్రూ నగర్‌లో పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, బిల్లా రామ్మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. అలాగే ఆ గ్రామంలో నేహా బేగంకు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ లో మెడల్స్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించారు.. కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటీ లింగం, మాజీ సర్పంచ్ అమానుల్లా, ఖాజా భేగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సలీం, మాజీ ఉపసర్పంచ్ ఫెరోజ్, అన్వర్ మహమ్మద్, ముజీబ్, షేక్ సలీం, జమీలా బేగం, అప్సరి బేగం, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రత నడుమ కంట్రోల్ యూనిట్ల తరలింపు

పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కట్టుదిట్టమైన భద్రత నడుమ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి నిజామాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని ఆయా శాసనసభ నియోజకవర్గాలకు అదనపు కంట్రోల్ యూనిట్లు తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ తరలింపు ప్రక్రియ నిర్వహించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ ఐ సీ హాల్ లో సప్లిమెంటరీ రాండమైజేషన్ జరిపారు. ఆ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లను నియోజకవర్గాల బాధ్యులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా కంట్రోల్ యూనిట్లను తరలించారు. వాస్తవానికి ఇప్పటికే అన్ని సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు పూర్తయ్యింది. అయితే కమిషనింగ్ ప్రక్రియ సందర్భంగా పలు కంట్రోల్ యూనిట్లలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అదనపు కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. అదనపు ఈవీఎం లు సెక్టోరల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్ లో ఉండే ఈవీఎం ను కేటాయిస్తారని అన్నారు. ఈ ప్రక్రియలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి



నవతెలంగాణ-వర్ని

మండలంలోని ఎస్ఎన్ పురం గ్రామపంచాయతీలో బూత్ నెంబర్ 109, 110 అధ్యక్షులు వర్ని మాజీ పీఏసీఎస్ చైర్మన్ నేమని వీర్రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ఆదివారం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ప్రచారంలో ఓటర్లకు తెలిపారు. బూత్ స్థాయిలో సభ్యులు సురేష్ కుమార్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మైనార్టీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ భారీ తెలిపారు. ఈసందర్భంగా పార్టీ సోషల్ ఈ మీడియాను ఎన్నుకొన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కుంకుమ దత్తు, వర్ని మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు, డీసీసీ డెలిగేట్ గంగా ప్రసాద్, అఫ్రిన్, వెంకటి, బొజ్జ శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు ప్రశాంత్ పటేల్, మాజీ వార్డ్ సభ్యులు ఉన్నారు.

బోర్గాం(పి)లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ- మోపాల్

మండలంలోని బోర్గాం (పి) గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా చెప్పింది చేస్తుందని ఇప్పటికే ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఐదు గ్యారంటీలను అమలు చేసిందని, రుణమాఫీ కూడా అతి త్వరలో చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కర్షక, పేదల ప్రభుత్వమని మిగతా పార్టీల లాగా దోచుకోవడం దాచుకోవడం తెలియదని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని కేవలం వారు అద్దెకు ఉండే నాయకులని ఎలక్షన్ సమయంలో మాత్రమే కనిపిస్తారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటారని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని అన్నారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఆయనకు తోడుగా ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధిలో గ్రామంతో పాటు మన జిల్లా కూడా దూసుకుపోతుందని తెలిపారు. కార్యక్రమంలో సడక్ శేఖర్ , కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సంఘం అధ్యక్షుడు పి శ్రీనివాస్, అనిల్ రెడ్డి, అశోక్, పి శ్రీనివాస్, సుదర్శన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

జాగ్రత్తగా ఈవీఎంల కమిషనింగ్ నిర్వహించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-ఆర్మూర్

ఎన్నికల్లో పోలింగ్ నిర్వహణ కోసం చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆర్మూర్, బాల్కొండ శాసనసభా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ ఆదివారం సందర్శించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో నిర్వహిస్తున్న కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల గుర్తులను సక్రమంగా అమర్చాలని, ఏమాత్రం ఏమరుపాటును ప్రదర్శించరాదని హితవు పలికారు. గందరగోళానికి తావులేకుండా పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ జరిపించాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. కాగా ఆర్మూర్, భీంగల్ పట్టణాల్లోపోస్టల్ బ్యాలెట్ కోసం ఎంపీడీఓ కార్యాలయాలు, విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను సైతం కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు వస్తున్న వారికి హెల్ప్ డెస్క్ ద్వారా సహకారం అందించాలని, ఓటరు డిక్లరేషన్ ఫారంను, ఓటరు జాబితాలో క్రమ సంఖ్య, పార్ట్ నెంబరు సరి చూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజాగౌడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

రెండో వార్డులో ఇంటింటికి ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్

పార్లమెంటు ఎన్నికల ప్రచారములో భాగంగా ఆదివారం మున్సిపల్ కౌన్సిలర్, న్యాయవాది సంగీతా ఖాందేష్ ఆధ్వర్యంలో పట్టణము 2 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి జీవన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, మక్కల సంతోష్, పల్లపు సురేష్, పోహర్ ధ్రువ, శివ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పట్టని బీజేపీని ఓడించాలి

- నేటి రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి :
- రైతుసంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న పల్లపు వెంకటేష్

రైతు సంఘాల ఆధ్వర్యంలో పట్టణ ప్రెస్ క్లబ్‌లో నేడు జరిగే రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. పట్టణంలోని శాస్త్రి నగర్‌లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు పట్టించుకోని బిజెపిని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని సోమవారం ఉదయం 11 గంటలకు పట్టణంలో ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశం లో తెలంగాణ రైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, వ్యవసా కార్మిక సంఘాలు కూడా పాల్గొంటాయని తెలిపారు. సమావేశానికి రైతులు, రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పసుపు బోర్డు 100 రోజులోల ఏర్పాటు చేస్తానని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవింద్ ఎన్నికల ముందు బాండ్ పేపర్ రైతులకు రాసి ఇచ్చి ఐదేళ్ళు గడిచిపోయిన స్పైసెస్ బోర్డు తీసుకొచ్చినా మని చాలా గొప్పలు చెప్పుకొని రైతులను మోసం చేస్తున్నాడని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లపు వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు ఎం గంగాధరప్ప అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ ప్రాంతంలో నిర్మల్, జగిత్యాల జిల్లాలో పసుపు ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు పసుపును ఎక్కువగా పండిస్తున్నప్పటికిని రైతులను మభ్యపెట్టి గత ఎన్నికల ముందు రైతాంగానికి పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని100 రూపాయల బాండ్ పేపర్ రాసి ఇచ్చారన్నారు. ప్రధానమంత్రి నిజామాబాద్ వచ్చినప్పుడు పసుపుబోర్డు ఇస్తున్నా మని అన్నారు తప్ప ఎక్కడ ఎప్పుడూ ఏమిటి అనేటటువంటి విధి విధానాలు ఏమి చెప్పలేదని తెలిపారు. స్పైసెస్ బోర్డు తీసుకొచ్చి అది వరంగల్ ఉండటంవల్ల రైతులకు ఒరిగేదేమీ లేదని అన్నారు. మూడోసారి అధికారంలోకి రావడానికి రైతులను మోసం చేస్తున్నా రని అన్నారు. ఈ ప్రాంతంలో పసుపు బోర్డు ఏర్పాటుచేస్తే రైతాంగానికి గిట్టుబాటు ధర వస్తుందని, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని రైతులు ఎంతో ఆశతో ఉన్నారన్నారు. మాయ మాటలు చెప్పే నిజామాబాద్ ఎంపీ అరవింద్ ను ఈ ఎన్నికల్లో ఓడించి గట్టి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం పసుపు మార్కెట్లోకి అధికంగా రాకపోవడంవల్ల క్వింటాలుకు 16వేల వరకు ధర పలికిందన్నారు. బిజెపి ఎంపీ అరవింద్ తాను చేయటం వల్లనే రైతులకు పసుపు రేటు పెరిగిందని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో కుతాడి ఎల్లయ్య, నవీన్, సాయిలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి



మాట్లాడుతున్న వినయ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తూ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక దృష్టి సారించి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పివిఆర్ భవన్లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు చేకూరయని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్మూర్ జర్నలిస్టులకు చేసిందేమీ లేదని వారన్నారు. అతికొద్ది రోజుల్లోనే గతంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలకు సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తూ, విద్యుత్ లైను అమలయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ప్రభుత్వ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు, ఇప్పటివరకు ఎటువంటి లబ్ది పొందని వారికి యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని మాట ఇచ్చారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజి గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్ , మున్సిపల్ చైర్మన్ వన్నెలదేవి అయ్యప్ప శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్ సంజయ్ సింగ్ బబ్లూ, పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్, మామిడిపల్లి మాజి సర్పంచ్ మారుతి రెడ్డి, కౌన్సిలర్ కొంతం మురళి, చిట్టి రెడ్డి, రాజు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరు ఒకే చోట చేరి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ...25 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరిని ఒకేచోట చూడడం, ఆయా వృత్తి, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించడం ఆనందంగా ఉందని అన్నారు.



తెలంగాణ మున్నూరు కాపు యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మహేష్ పటేల్



నియామక పత్రం అందుకుంటున్న మహేష్‌పటేల్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మున్నూరు కాపు యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ముగాల మహేష్ పటేల్‌ను తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ నియమించినట్లు ఆదివారం తెలిపారు. మున్నూరు కాపు సమస్యలపై పోరాడుతానని మహేష్‌పటేల్ అన్నారు. త్వరలో పూర్తి స్థాయి, జిల్లా, మండల, కమిటీలు కూడా నియమిస్తామని తెలిపారు. నియామకానికి సహకరించిన తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెంట అజయ్ పటేల్, శ్రవణ్ పటేల్, గండ్ల అజయ్ పటేల్, కొట్టే రమేష్ పటేల్, చైతన్య పటేల్, తదితరులు పాల్గొన్నారు.

అపూర్వం.. అద్వితీయం

- 1997-98 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం
- ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



వారంతా నాలుగు పదుల వయస్సున్న వారే... బాధ్యతల్లో తీరిక లేకుండా గడిపే వారే. అలాంటి వారంతా ఒక్కసారిగా పసి పిల్లలుగా మారిపోయారు. పాతికేళ్ల నాటి ఆ పాత మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆడి పాడారు. మండలంలోని హసాకొత్తూర్‌లో ఆదివారం జరిగిన 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోలాహలంగా కొనసాగింది. పాతికేళ్ల క్రితం విడిపోయిన మిత్రులంతా రెండున్నర దశాబ్దాల తర్వాత కుటుంబాలతో సహా కలుసుకున్నారు. చిన్ననాటి మిత్రులను చూసి ఉప్పొంగిపోయారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక్కచోటకు చేరారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ బాల్య మిత్రులతో సరదాగా గడిపారు. అనుకోని రీతిలో కోల్పోయిన సహచరులను గుర్తు చేసుకుంటూ కన్నీరుమున్నీరయ్యారు. తమకు మార్గదర్శనం చేసిన ఆనాటి గురువులను ఘనంగా సత్కరించారు. వారు చెప్పిన బోధనలు తమ జీవితాలకు ఎలా బాటలు వేశాయో సోదాహరణంగా వివరించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, నాగయ్య, రుక్మయ్య, పురుషోత్తం శర్మ సురేష్ బాబు, ధర్మారెడ్డి, లింబాద్రి, గంగారం, ప్రతాప్ గౌడ్, విజయ లక్ష్మి, బాబురావు, అంజయ్య లకు ఆత్మీయ సత్కారం చేసి, దీవేనలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు సైతం మురిసి పోయారు. వయస్సు మరిచి వారితో కలిసి పోయారు. అనంతరం అందరి కలిసి గ్రూప్ ఫోటోలు దిగి, ఆత్మీయంగా సామూహిక భోజనాలు చేశారు.

ఇండియా కూటమి అభ్యర్థికి సంపూర్ణ మద్దతు

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

నవతెలంగాణ - మాక్లూర్

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అలాగే ఇండియా కూటమి అభ్యర్థికి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సంపూర్ణ మద్దతుని ఇస్తుందని, రైతు వ్యతిరేక పార్టీ బిజెపి పార్టీ అభ్యర్థులను ఓడించాలని మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బోర్గం (కె) గ్రామంలో విలేకరుట సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించిందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతకు మాట ఇచ్చి అమలుచేయలేదన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్మిక చట్టాలను కాలరాశి 44 కార్మిక చట్టాలకు బదులు నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని తెలిపారు. రేపు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశానికి రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి తాడిపత్రి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ రాజేందర్, అలిం, వడ్ల భూమన్న, మామూళ్ల శ్రీనివాస్, అరిఫ్, లక్ష్మినారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గదరాస్ ఆనంద్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని చేతి గుర్తుకు ఓటెయ్యాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వహీద్, నజీర్, బలరాం , సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అమీనాపూర్ గ్రామంలో ర్యాలీ



నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని అమీనాపూర్ గ్రామంలో రెడ్డి దశవ్వ మల్లయ్య ఆధ్వర్యంలో మెగా శాకాహార ర్యాలీ ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ధ్యాన గద్దర్ భూపతి రాజు, పిఎస్ఎస్ఎమ్ జిల్లా అధ్యక్షులు, అడ్వకేట్ సాయి కృష్ణా రెడ్డి విచ్చేసి శాఖాహార ప్రాధాన్యతపై వివరిచారు. భూపతి రాజు మాట్లాడుతూ ధ్యానం వల్ల నా జీవితంలో ఎన్నో మార్పులు సంభవించాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు బొడ్డు దయానంద్, మామిడి లక్ష్మారెడ్డి, ప్రేమ్ సాగర్, అమరవాజి శ్రీనివాస్, సాయినాథ్, నాగంపేట శ్రీనివాస్, బోదేపల్లి రాజు, దేవేందర్ రెడ్డి, 500 పైగా ధ్యాన భక్తులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించి బుద్ధె రాజేశ్వర్ సంస్మరణ సభ సందర్భంగా సాలూర మండల యువత ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి , రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యువకుల నుండి 62 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. జిల్లాలోనే యువకులు 62 యూనిట్ల రక్తదానం చేయడం ఇదే మొట్టమొదటిదని లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. బుద్ధె రాజేశ్వర్ అభిమానులు, ఆయన స్నేహితులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు బసవేశ్వరరావు, చక్రవర్తి, శ్రీనివాసరావు, సాంబిరెడ్డి, ప్రజ్ఞశ్రీ రాజు, గ్రామ పెద్దలు ఇల్తెపు శంకర్, శివకాంత్, కండెల సంజీవ్, వెంకట్ పటేల్, రసూల్, సాలూర షకీల్, ఎల్మదత్తు తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులు ప్రమాదంలో ఉన్నాయి

- ప్రొ. గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు, పౌర హక్కుల సంఘం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పౌర హక్కుల సంఘం (సీఎల్సీ) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ముప్వా నాగేశ్వరరావు సంస్మరణ సభ ప్రెస్ క్లబ్ ఆదివారం నిర్వహించారు. సీఎల్సీ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంస్మరణ సభకు జిల్లా ఉపాధ్యక్షులు కొంగర శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా వచ్చిన పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ... జిల్లా పౌర హక్కుల ఉద్యమంలో కామ్రేడ్ ముప్వా నాగేశ్వరరావు క్రియాశీలకంగా పనిచేశారన్నారు. పోలీసు, రాజ్య నిర్బంధం, సవాళ్లతో కూడిన జిల్లా అధ్యక్ష బాధ్యతల్లో సుదీర్ఘకాలం పనిచేయడం గొప్ప విషయమన్నారు. ముప్వా నాగేశ్వరరావు మరణం పౌర హక్కుల ఉద్యమానికి తీరని లోటన్నారు. దేశంలో గత పదేళ్ళుగా పౌరహక్కులు మరింత ప్రమాదంలో పడ్డాయన్నారు. దళితులు, మైనార్టీలు, గిరిజనులు, ఆదివాసీలు తీవ్రమైన వివక్షను, నిర్బంధాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర పారామిలిటరీ బలగాలు అమాయక ఆదివాసీలను కాల్చి చంపుతున్నాయన్నారు. చత్తీస్ గడ్ దండకారణ్యంలో గల లక్షల కోట్ల రూపాయల ఖనిజ సంపదపై కన్నేసిన మోడీ ప్రభుత్వం, ఆదివాసీలపై కక్ష కట్టిందన్నారు. ఆదివాసీలను చంపి, లేదా వారిని అడవుల నుండి తరిమేసి, ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్రలు చేస్తుందన్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఎన్కౌంటర్లన్ని అందులో భాగమేనన్నారు. ఫాసిస్టు, నియంతృత్వ మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు తమ కోసం కాకుండా, దేశ ఖనిజ సంపదను కాపాడుకోవడం కోసం పోరాడుతున్నారన్నారు. వారిపై జరుగుతున్న రాజ్య హింసను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. ప్రజల, పౌర హక్కుల కోసం, దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం రాజీ లేకుండా పోరాడడమే కామ్రేడ్ ముప్వా నాగేశ్వరరావుకి ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు వి.సంఘం, ఆల్గోట్ రవీందర్, ముప్వా సురేష్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతన్, విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు కే.రామ్మోహన్ రావు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బి.భాస్కర్ ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐకేఎమ్మెస్ జిల్లా అధ్యక్షులు సాయగౌడ్, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, అరుణోదయ నాయకులు కే.గంగాధర్ తదితరులు మాట్లాడారు. పౌర హక్కుల సంఘం నాయకులు కే. బీక్ సింగ్, జలంధర్, శంకర్, ప్రవీణ్, ప్రజా సంఘాల నాయకులు సల్ల సత్యనారాయణ, చంద్రశేఖర్, వెంకన్న, సిర్ప లింగం, కల్పన, గంగారం, కే.గణేష్, విటల్, రమేష్, కిషన్, మురళి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-రామారెడ్డి

బీఆర్ఎస్ మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ బండి ప్రవీణ్ ఆదివారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, తూర్పు రాజు, లక్కాకుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఈ మధ్యే కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆదివారం రామాయంపేటలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలియాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలియాస్ మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ నాయకులతో మాట్లాడుతూ కొత్త పాత అని లేకుండా అందరిని కలుపుకొని రాబోయే జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్లలో భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రొడ్డ రాజు, బాబూ, శ్రీకాంత్ రెడ్డి, స్వామి, రంజిత్ కుమార్, మహేశ్, దయానంద్ గౌడ్, లింగం, దుర్గా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిస్త్రీ గల్లీలో సమస్యలను తెలుసుకున్న పోచారం



ప్రచారం చేస్తున్న పోచారం శ్రీనివాస్

నవతెలంగాణ-బాన్సువాడ

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు మిస్త్రీ గల్లిలో ఆదివారం మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయనవెంట మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మన్ ఎర్వల కష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నాయకులు గురువినయ్, నార్ల రవీందర్, బాబా, నార్ల ఉదయ్, వహాబ్, ఎజాజ్, స్థానికులు ఉన్నారు.

మార్కెట్లో మరుగుదొడ్లు ప్రారంభం



నవతెలంగాణ-భిక్కనూర్

బిక్కనూరు పట్టణంలోని అంగడి బజార్లో నిర్మించిన మరుగుదొడ్లను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. మార్కెట్‌కు వచ్చి కూరగాయలు కొనుగోలు చేసే వారి కోసం మరుగుదొడ్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

స్కానింగ్ సెంటర్‌లలో వికృత చేష్టలు

- బాధితులు నిలదీయడంపై ఆరా తీసేందుకు వెళ్లిన విలేకరులపై దౌర్జన్యం
- స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విలేకరులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

స్కానింగ్ సెంటర్‌లలో పలువురు వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. స్కానింగ్ తీయించుకునేందుకు వచ్చిన మహిళల ఫోన్ నెంబర్‌లు తీసుకుంటున్న సిబ్బంది.. తర్వాత వారికి మెసెజ్ చేస్తూ, ఫోన్ చేస్తూ వెకిలి చేష్టలకు పాల్పడుతున్నట్టు సమాచారం. దీంతో నగరంలోని ఓ స్కానింగ్ సెంటర్ నిర్వహకులపై బాధిత కుటుంబీకులు దాడికి దిగినట్టు సమాచారం. ఈ విషయమై ఆరా తీసేందుకు వెళ్లిన జర్నలిస్టులపై సదరు స్కానింగ్ సెంటర్ వైద్యులు, సిబ్బంది దుర్భాషలాడుతూ.. డబ్బులు డిమాండ్ చేసేందుకు వచ్చారని ఫిర్యాదు చేస్తానని బెదిరింపులకు పాల్పడటం గమనార్హం.


స్కానింగ్ సెంటర్ నిర్వహిస్తూ ఫోన్ చేస్తూ, మేసెజ్ పంపుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తుండటంతో పాటు విలేకరులపై దురుసుగా ప్రవర్తిస్తున్న సదరు స్కానింగ్ సెంటర్ వైద్యులపై చర్యలు తీసుకోవాలని విలేకరులు ఆదివారం 1వ టౌన్‌లో ఫిర్యాదు చేశారు.

మల్లారం అటవీ ప్రాంతంలో

నేరడిగొండ వాసి దారుణ హత్య

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్లారం అటవీ ప్రాంతంలో నిర్మల్ జిల్లా నేరేడుగొండ వాసి హత్యకు గురయ్యాడు ఆదివారం నేరడిగొండ పోలీసులు స్థానిక పోలీసుల సహాయంతో ఘటన జరిగి స్థలానికి రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 22న ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలానికి చెందిన వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ అయిన వ్యక్తి కోసం గాలించిన పోలీసులు ఆచూకీ లేకపోవడంతో సెల్ ఫోన్ రికార్డును పరిశీలించారు. మిస్సింగ్ తర్వాత చివరగా ఎవరితో మాట్లాడారనేది ఆరా తీశారు. చివరగా మాట్లాడిన నిజామాబాద్ నగరంలోని 5వ పోలీస్ స్టేషన్ పరిధిలోని



వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. నేరడిగొండ వాసి మల్లారం ప్రాంతంలో చనిపోయాడని తెలపడంతో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఓ వ్యక్తిని కాల్చివేసిన ఆనవాళ్లు ఉన్నాయి. ఆత్మహత్య చేసుకోవడంతో కాల్చివేసినట్లు పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి తెలిపారు అయితే ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు గుట్టుచప్పుడు కాకుండా కాల్చి వేయాల్సి వచ్చిందనే కోణంలో విచారణ జరుపుతున్నారు. నేరడిగొండవాసికి నిజామాబాద్ వాసికి సోషల్ మీడియాలోనూ ఆన్లైన్ యాప్ ద్వారా పరిచయం అయింది. కాగా నేరకొండ వాసి హత్యకు అక్రమ సంబంధం కారణమా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పద్మశాలీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1998-1999బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం సిల్వర్‌జూబ్లీ వేడుకలు జరుపుకున్నారు. స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వారంతా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆటపాటలతో పండగలా సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

ప్రయాణికులెక్కువ..

బస్సులు తక్కువ



- మద్నూర్ బస్టాండ్‌లో సౌకర్యాలు కరువు
- మూత్రశాలలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు
- ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసినా ముందుకు సాగని పనులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ పాత తాలూకా కేంద్రం ఇటు తెలంగాణ అటు కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దులు ఉన్నందున మద్నూర్ పాత బస్టాండ్ ప్రయాణికులతో ఎల్లప్పుడూ కిక్కిరిసి ఉంటుంది. ప్రయాణికులు ఎక్కువ బస్సు సర్వీసులు తక్కువగా ఉండటంతో గంటల తరబడి బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో మూత్రం వచ్చినా మరుగుదొడ్డికి వెళ్లాలన్నా ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. బస్టాండ్‌లో సౌకర్యాలు లేక నానా తంటాలు పడుతున్నారు. గతంలో సౌకార్యాలు లేకపోవడంపై నవతెలంగాణలో ప్రచురితమైన కథనంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు స్పందించి రూ.4 లక్షల నిధులు మంజూరు చేశారు. పంచాయతీ కార్యదర్శి సైతం ప్రెస్‌మీట్ నిర్వహించి తెలిపారు. అయినా కానీ సౌకర్యాలు కల్పన ముందుకు పడటం లేదు.

మద్నూర్ పాత తాలూకా కేంద్రం ఈ తాలూకా కేంద్రం ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక మూడు రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దులో ఉండటం విశేషం. మూడు రాష్ట్రాలకు తరలి వెళ్లే ప్రయాణికులు ఇక్కడి నుండే వెళ్లాలి. మద్నూర్ పాత బస్టాండులో ప్రయాణికులకు సౌకర్యాలు కరువయ్యాయి. మూత్రశాలలు మరుగుదొడ్లు లేక మహిళలు గాని పురుషులు గాని నాన్న ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదు. మూత్రం వచ్చిన మరుగుదొడ్డికి వెళ్లాలన్న అసలు సౌకర్యాలు లేక మహిళలు పడుతున్న ఇబ్బందులు చూడలేకపోతున్నారు. ఇలాంటి సమస్యల గురించి నవ తెలంగాణ పలుమార్లు పత్రికల్లో ప్రచురించడం జరిగింది పత్రికల్లో వచ్చిన వార్తలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్పందించారు ప్రయాణికుల ఇబ్బందులు దూరం చేసేందుకు మూత్రశాలలు మరుగుదొడ్ల నిర్మాణం కోసం వెంటనే నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు మద్నూర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి విలేకరుల సమావేశంలో వెల్లడించడం జరిగింది. నిధులు మంజూరై నెలలు గడుస్తున్న ఎమ్మెల్యే కృషి ఏమైందని చర్చ ప్రయాణికుల్లో వ్యక్తమవుతున్నాయి.

పాత తాలూకా కేంద్రం ప్రస్తుతం మండల కేంద్రం మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీకి ఎందరో సర్పంచులు వచ్చారు వెళ్లారు. బస్టాండ్ సమీపంలో ప్రజల కోసం ప్రయాణికుల కోసం మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మించాలన్న ధ్యాస కూడా రావడం లేదు అంటే మద్నూర్ మండల కేంద్రం ఎలాంటి అభివృద్ధి చెందుతుందో బస్టాండ్ లో ప్రయాణికులు ఎదుర్కొనే ఇక్కట్లే నిదర్శనం. వీటితో పాటు తాగునీటి సమస్య ఈ మూడు సమస్యలు కూడా తీర్చలేకపోవడం బస్టాండులో సౌకర్యాలు ఏర్పాటు పట్టించుకోకపోవడం ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గానీ పట్టించుకున్న పాపాన లేదని ఆవేదన ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. జుక్కల్ ఎమ్మెల్యేగా తోటా లక్ష్మి కాంతారావు గెలుపొందారు. బస్టాండ్ సమస్యల పట్ల నవ తెలంగాణ ప్రచురించిన శీర్షికకు స్పందిస్తూ వెంటనే నాలుగు లక్షల నిధులు మంజూరు చేయించారు.

ప్రస్తుతం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది నిధులు మంజూరు చేయించి నెలలు గడుస్తున్నా మంజూరైన నిధులతో మద్నూర్ పాత బస్టాండ్ సమీపంలో మూత్రశాలలు మరుగుదొడ్ల నిర్మాణం పనులు వెంటనే చేపట్టి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.